www.nagaranijam.com
PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 244 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 23 ఆదివారం, నవంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 244 | Rangareddy | Editor : Yela.Purushotham | 23 Sunday,November 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఖమ్మం ఆర్‌టిసి డిపో ఎదుట ఉన్న 2 కోట్ల స్థలానికి ఎసరు

- అడ్డుకున్న యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు
- సంఘీభావంగా ఇతర యూనియన్ నేతలు
- ఖమ్మం: (నగర నిజం బ్యూరో) నవంబర్ 22,
- అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి, ఆ ఇద్దరిని అరెస్ట్ చేయాలి
- ఆర్టీసీ డిపో వద్ద భారీ నిరసన
- భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలంటే ఆర్టీసీ బిడ్డలందరు ముందుకు రావాలి



**ఖమ్మం నవంబర్22:** ఆర్టీసీ కార్మికుల విరాళాల తో కొనుగోలు చేసిన భవనాన్ని అక్రమ రిజిస్ట్రేష న్ చేయించుకున్న రూ. రెండు కోట్ల రూపాయల విలువ చేసే భూమి ని కాపాడేందుకు ఏపీఎస్ ఆర్టీసీ ఎన్ఎంయు యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు శనివారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆర్టీసీలోని ఇతర సంఘ నేతల సైతం వీరికి సంఘీభావంగా నిరసన పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2002 కార్మికులకు, యూనియన్ నాయకుల కు, ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు అండ గా ఉండాలని ఖమ్మం డిపో ఎదుట 350 గజాల భవనాన్ని యూనియన్ పేరిట కొనుగోలు చేశా రు. నాటి నుంచి ఓ గదిలో యూనియన్ ఆఫీస్ కొనసాగుతుంది. యూనియన్ లోని ఇద్దరు నాయకులు (విశ్రాంత ఉద్యోగులు) అజయ్ కుమార్ ఎల్ ఆర్ కే రావు సుమారు 210 గజా ల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించు కున్నారు. ఈ విషయం తెలుసుకున్న యూనియ న్ నేతలు వారిపై న్యాయపోరాటం చేస్తూనే తాజాగా వారు ఆక్రమించుకునేందుకు ప్రయత్ని స్తుండగా అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో శనివా రం వారు ఆందోళన చేపట్టారు. ఎన్ఎంయు రీజినల్ సెక్రటరీ ఆర్ వి వీరభద్రం, నాయకులు ఆర్ఎస్ రామారావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూని యన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పాండురం గారావు, ఎన్ ఎమ్ యు మాజీ రీజనల్ సెక్రటరీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ వీ చక్రధర్ రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ రీజినల్ ప్రెసిడెంట్ బివి రావు తదితరులు మాట్లాడారు. ఖమ్మం భవన అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఆఫీస్ అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. కార్మిక యూనియన్ ద్రోహులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక విరాళాలతో నిర్మించు కున్న ఆఫీసును అక్రమార్కుల నుంచి కాపాడాల న్నారు. యూనియన్ ఆఫీస్ ను అక్రమంగా తన బంధువు బుచ్చి రామారావు పేరుతో , కోర్టు వివాదాల ఉండగా తన కూతురు హర్ష చౌదరి పేరుతో రిజిస్టర్ చేయించుకున్న రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి అజయ్ కుమార్ పై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. యూనియన్ రీజినల్ కార్యదర్శిగా ఉండి అక్రమంగా ఆఫీసును తన భార్య పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎల్ ఆర్ కె రావు కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్, ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.

## శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి





- మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలు
- జిల్లా నూతన ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 నగర నిజం :** హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన స్నేహ మెహ్రా శనివారం నాడు వికారాబాద్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలను స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమెకు సీనియర్ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చార్జ్ తీసుకున్న సందర్భ ంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితులను, గత చరిత్రను క్షుణ్ణంగా పరిశీలిస్తామని, అందుకు అనుగుణంగానే పోలీసు విధానాలలో (పోలిసింగ్ లో) అవసరమైన మార్పులు తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. నేర నియంత్రణ (క్రైమ్ కంట్రోల్) తన ప్రధాన లక్ష్యమని, జిల్లాలో నేరాల సంఖ్యను గణనీయంగా తగ్గించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటి నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని, తద్వారా ప్రజలు మరింత ప్రశాంతంగా, భద్రతగా ఉండే వాతావరణాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, మరియు ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మహిళలు, పిల్లల భద్రతకు, రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, సిబ్బంది సంక్షేమానికి కూడా తగిన చర్యలు తీసుకుంటూ, జిల్లా పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేస్తానని స్నేహ మెహ్రా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య, డిటిసి డిఎస్‌పి శ్రీనివాసులు, తాండూర్ డిఎస్‌పి ఎన్.యాదయ్య, వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, పరిగి డిఎస్‌పి శ్రీనివాస్,ఏఆర్ డిఎస్‌పి వీరేష్, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు,ఆర్ఐ లు,ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

## సితారే గోల్డ్ & డైమండ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్ర హైవే వద్ద ఆర్. రదీష్ కుమార్ గారు, మొహమ్మద్ అలీ గారు మరియు శిహాబ్ గారు నూతనంగా ఏర్పాటు చేసిన సితారే గోల్డ్ & డైమండ్స్ రెండో బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని సీతారే గోల్డ్ అండ్ డైమండ్స్ ను ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో 132 జీడిమెట్ల డివిజన్ బీజేపీ అధ్యక్షులు జోగిని రాజు, అజిష్ నాయర్, నల్లనాగుల కృష్ణ, పాపయ్యదొర, శ్రీకాంత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## అనర్హత నోటీసు.. మరికొంత సమయం కోరనున్న దానం

హైదరాబాద్: పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబును కలిశారు. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసే అవకాశం ఉంది. స్పీకర్ ఇచ్చిన అనర్హత నోటీసుకు సమాధానం ఇచ్చేందుకు మరికొంత సమయం కోరనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయంపై ఏఐసీసీ పెద్దలతో దానం సంప్రదింపులు చేశారు. ఎమ్మెల్యేగా రాజీనామా, ఇతర అంశాలపై చర్చించినట్లు సమాచారం. తాను రాజీనామా చేస్తే.. తిరిగి తనకే టికెట్ ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరినట్లు తెలుస్తోంది. అనర్హత వేటు వేసేందుకు అవకాశం ఉంటే రాజీనామా చేస్తానని సన్నిహితులకు దానం చెప్పినట్లు సమాచారం. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 23వ తేదీలోగా సమాధానాలను అఫిడవిట్ రూపంలో స్పీకర్ కార్యాలయంలో అందజేయాలని వాటిలో సూచించారు.

## మృతురాల కుటుంబాలకు ఆర్థిక సాయం

- ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి



**ములుగు మండలం , నవంబర్ ,22,(నగర నిజం):** మండల కేంద్రమైన ములుగు గ్రామానికి చెందిన తిగుళ్ల పెంటమ్మ శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. అదేవిధంగా శనివారం ఉదయం ఆకుల ఎర్ర నరసమ్మ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి ఇరు కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజే శారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీటీసీలు తోడేటి కిష్టయ్య, మహదేవుని శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు తోడేటి నరేందర్ కుత్తడి అనిల్, శ్రీధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## జీళ్లచెరువు వెంకటేశ్వర స్వామి దేవస్థాన మహా అన్నదాన సత్రం కల్యాణమండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం: (నగర నిజం బ్యూరో) నవంబర్ 22:** కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామంలో వేంచేసివున్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతనంగా ఎస్. ఎస్. ఎల్. వి ఇన్ఫ్రా మేనేజ ంగ్ డైరెక్టర్ బోగా శ్రీనివాసరావు నిర్మించిన మహా అన్నదాన మరి యు కల్యాణమండపం ప్రారంభోత్సవం ఈ రోజు రెవిన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదగా జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొన్నారు.



## వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాల్లో పాల్గొన్న సామ రంగారెడ్డి





**ఎల్బీనగర్, నవంబర్ 22, (నగర నిజం)** చార్మినార్ అసెంబ్లీ పరిధిలోని పురాణ పూల్ డివిజన్ ఓషిన్ హైస్కూల్‌లో వందేమాతరం గీతం 150 ఏళ్ల స్మారక ఉత్సవాలను రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వందేమాతరం భారత దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహత్తర గీతం. ఈ స్మారక ఉత్సవాల ద్వారా దేశ ప్రజల్లో, ముఖ్యంగా యువతి యువకుల్లో దేశభక్తి మరింత పెరుగుతుందనే నమ్మకం ఉంది. ఈ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా చేపట్టిన కేంద్ర ప్రభుత్వం అభినందనీయమైనది," అని అన్నారు. కార్యక్రమంలో గోల్కొండ గోషామహల్ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్, చార్మినార్ అసెంబ్లీ ఇంచార్జ్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేసిన రాఘవేందర్ గౌడ్



కొల్లాపూర్ నవంబర్ 22 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్గల్ బాలికల ఉన్నత పాఠశాలనుండి జూనియర్ గర్ల్స్ విభాగంలో పదవ తరగతి విద్యార్థినిలు జ్యోత్స్న , శృతి, గాయత్రిలు రాష్ట్రస్థాయికి, అలాగే క్యాంపుకు సెలెక్ట్ కావడం జరిగింది. వీరు 22 నుండి క్యాంపులో పాల్గొంటారు. వీరిలో గాయత్రికి మ్యాట్ షూస్ లేకపోవడంవల్ల రేమద్దుల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న రమేష్ అలాగే వీరి ముగ్గురికి కావలసిన ఇన్నర్ టీషర్టు షార్ట్ లను రాఘవేందర్ గౌడ్ పానగల్ రిపోర్టర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్ వీరశేఖరాచారి బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

### మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య



**మహేశ్వరం,నవంబర్ 22, (నగరనిజం) :** గ్రామాలలో అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య పేర్కొన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని అమీర్ పేట్ గ్రామంలో రూ, 10 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి శంకుస్థాపన చేశారు. డిఎంఎఫ్టి నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దిద్దిల శ్రీధర్ బాబుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ చొరవతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక ఎన్నికల్లోను కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యాదయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు హైతబాద్ రాజేందర్, సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పదిరోజుల్లోపే విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించండి

- గురుకుల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం,నవంబర్ 22, (నగరనిజం) :** పది రోజుల్లోపే కందుకూరు గురుకుల హాస్టల్ లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. మహేశ్వరం నియోజకవర్గం నాదర్ గుల్ ల్లోనీ ఓ ప్రైవేట్ భవనంలో కందుకూరుకు చెందిన గురుకుల బాలుర హాస్టల్ ను ఆమె శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలను గదులను కిచెన్ తో పాటు మరుగుదొడ్లను ఆమె స్వయంగా పరిశీలించారు. హాస్టల్ పరిసరాలు దురుబరంగా ఉండటంతో ఆమె అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో పేద విద్యార్థులు చదువుకుంటున్న గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆమె విమర్శించారు. హాస్టల్ లో ఆరువందల మంది విద్యార్థులు చదువుతున్నారని కావున పాఠశాలను తక్షణమే అభివృద్ధి చేసేల చర్యలు చేపట్టాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బస్టాప్‌లో మద్యం దుకాణాలపై కదం తొక్కిన విద్యార్థులు





- బజరంగ్ దళ్, వీహెచ్పీ ఆధ్వర్యంలో మద్యం దుకాణాల ఎదుట బైఠాయించి విద్యార్థులు, హిందూ సంఘాల ధర్నా
- విద్యార్థులతో గొంతు కలిపిన సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన్
- దిశ ఉదంతంతో అధికారులు కళ్ళు తెలవాలన్న కందకట్ల సిద్దు రెడ్డి
- విద్యార్థుల ధర్నాతో బెంగళూరు నేషనల్ హైవే పై భారీగా ట్రాఫిక్ జామ్
- గట్టి భద్రతా చర్యలు చేపట్టిన పోలీసులు

**రాజేంద్రనగర్,నవంబర్ 22 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ వద్ద బస్ స్టాప్ లో మద్యం దుకాణాల ఏర్పాటుపై విద్యార్థి లోకం భగ్గుమంది. బస్ స్టాప్ లో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సారధ్యంలో విద్యార్థులు కదం తొక్కారు. మద్యం దుకాణాల ఎదురుగా రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. మరోవైపు విద్యార్థులతో గొంతు కలిపిన సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన్ బస్టాప్ లో మద్యం దుకాణాల ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు. శంషాబాద్ లో జరిగిన దిశ ఉదంతాన్ని దృష్టిలో పెట్టుకొని బస్ స్టాప్ వద్ద నుండి తక్షణమే మద్యం దుకాణాలను తొలగించాలని సామాజిక వేత్త కందకర్త సిద్దు రెడ్డి ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బస్టాప్ వద్ద బంగారు మైసమ్మ పేరుతో మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. అయితే బస్ స్టాప్ వద్ద మద్యం దుకాణాలు ఉండడంతో ఆకతాయిలు మద్యం దుకాణాల వద్ద తిష్ట వేసి బస్సుల కోసం వేచి ఉండే మహిళలతో పాటు విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టలు చేస్తున్నారు.

దీంతో ఈవ్ టీజర్ల బెడదతను దృష్టిలో పెట్టుకొని బస్టాప్ వద్ద నుండి మద్యం దుకాణా లను ఎత్తివేయాలని ఇప్పటికే విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నేతల తో పాటు భారతీయ జనతా పార్టీ నేతలు ఎక్సైజ్ అధికారులతో పాటు స్థానిక పోలీసులు, మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రాలు అందజేశారు. అయితే అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆగ్రహించిన విశ్వహిం దూ పరిషత్, బజరంగ్ దళ్,బీజేపీ నేతలు.... బస్టాప్ వద్ద నుండి మద్యం దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు ఆందోళనకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బజరంగ్ దళ్ మహేశ్వరం జిల్లా విభాగ కార్యదర్శి మండల్ రాజు, మహేశ్వరం జిల్లా కన్వీనర్ ఎర్ర రాఘవేందర్, జిల్లా సహ కన్వీనర్ మండల ఈశ్వర్, మహే శ్వరం జిల్లా ధర్మ ప్రచార ప్రముఖ్ రామ్ రెడ్డి, శంషాబాద్ ప్రఖండ ఉపాధ్యక్షుడు దూడల సందీప్ గౌడ్, శంషాబాద్ ప్రఖండ గో రక్ష ప్రముఖ్ కోడూరు ఉదయ్ కిరణ్, భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మల్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు షాపూర్ బాలు గౌడ్, సంయోజక్ మహేందర్, పెద్ద గోల్కొండ విశ్వహిందూ పరిషత్ కార్యకర్త శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో శంషాబాద్ లోని వివిధ ప్రైవేట్ కళాశాలలకు చెందిన విద్యార్థినులు, విద్యార్థులు శనివారం నాడు ఆందోళన బాట పట్టారు.కళాశాలల నుండి ర్యాలీగా బయలుదేరిన విద్యార్థులు.... బస్టాప్ వద్ద మద్యం దుకాణాలకు ఎదురుగా రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, హిందూ సంఘాల ఆందోళనకు శంషాబాద్ కు చెందిన ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి తోపాటు సినీ నటుడు ఇంద్రసేన్, శంషాబాద్ మాజీ ఎంపీటీసీ రఫిక్ బాయ్ సంఘీభావం ప్రకటించారు. ఈ మేరకు విద్యార్థులతో కలిసి రోడ్డుపై బైఠాయించిన సిద్దు రెడ్డి, ఇంద్రసేన్, మాజీ ఎంపీటీసీ రఫిక్.... తక్షణమే బస్ స్టాప్ వద్ద నుండి మద్యం దుకాణాలను తొలగించాలని నినదించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి.... బస్ స్టాప్ వద్ద మద్యం దుకాణాల ఏర్పాటుకు తాను పూర్తి వ్యతిరేకమని ప్రకటించారు.విద్యార్థుల ఆందోళన, రాస్తారోకోతో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విద్యార్థులు, హిందూ సంఘాల ఆందోళన నేపథ్యంలో శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.






## బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ ప్రేమ్ రాజ్ ను పరామర్శించిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

- కిమ్స్ ఆసుపత్రిలో ప్రేమ్ రాజ్ ను పరామర్శించిన దత్తాత్రేయ
- ఇటీవల ఆమన్ గల్ వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బీజేపీ నేత డాక్టర్ ప్రేమ్ రాజ్ దంపతులు




రాజేంద్రనగర్,నవంబర్ 22 (నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలో ఇటీవల ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ ను హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పరామర్శించారు. సికింద్రాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ప్రేమ్ రాజ్ ను కలుసుకున్న బండారు దత్తాత్రేయ.... ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ దంపతులు వారం రోజుల క్రితం శంషాబాద్ నుండి కారులో మాడుగుల గ్రామానికి బయలుదేరారు. అయితే బంధువుల ఇంటికి వెళుతున్న ప్రేమ్ రాజ్ దంపతులు.... అనుకోకుండా మాడుగుల వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ డాక్టర్ ప్రేమ్ రాజ్ ను సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా ఆయన సతీమణి ని శంషాబాద్ లోని ట్రైడెంట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ట్రైడెంట్ ఆసుపత్రిలో కోలుకుంటుండగా.... డాక్టర్ ప్రేమ్ రాజ్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం నాడు కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి డాక్టర్ ప్రేమ్ రాజ్ ను పరామర్శించారు. దేవుడి దయతో ప్రేమ్ రాజ్ దంపతులు త్వరగా కోలుకోవాలని దత్తాత్రేయ ఆకాంక్షించారు.

### ప్రేమ్ రాజ్ కోలుకోవాలంటూ శ్రీరాముడికి 101 టెంకాయలు కొట్టిన బీజేపీ నేత చిటికెల వెంకటయ్య

మరోవైపు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ డాక్టర్ ప్రేమ్ రాజ్ దంపతులు త్వరగా కోలుకోవాలని దేవుడిని కోరుకుంటూ భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండల మాజీ అధ్యక్షుడు, పెద్ద తూప్ర మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు గ్రామంలోని శ్రీ రాముడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరాముడి ఆలయం వద్ద 101 టెంకాయలు కొట్టి స్వామి వారికి అభిషేకం నిర్వహించారు.

## ప్రజా ప్రభుత్వం పేదలకు ఐదు లక్షలతో ఇల్లు నిర్మిస్తుంది

- గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లకు ప్రజలు వెళ్లడం లేదు
- నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం,నవంబర్ 22, (నగరనిజం). :** ప్రజా ప్రభుత్వ పాలనలో పేదలకు 5 లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించి ఇస్తుందని మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావడంతో లబ్ధిదారుడీ గృహప్రవేశం లో ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో నిరుపేదలందరికీ కచ్చితంగా ఇంటిని మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. గృహప్రవేశం చేస్తున్న ఆడపడుచులకు త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ చీరలు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం హాయంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వెళ్లేందుకు జనం ఇష్టపడడం లేదని అందుకే సొంత ఊర్లోనే ఉండేలా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి లబ్ధిదారులకు ఆసరాగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలుస్తుందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్ తరాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవట్ కృష్ణ నాయక్ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, స్వర్ణగంటి సుభాష్, కాకి ఈశ్వర్, బంగరిగల్ల లాజర్, గోపాల్ నాయక్,మద్ది కరుణాకర్ రెడ్డి, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం

# వృత్తి సామర్థ్యం, నైపుణ్యాభివృద్ధితోనే ఉన్నత ఉద్యోగాలు

- శ్రీ చైతన్య టెక్నికల్ క్యాంపస్ చైర్మన్ కరుణాకర్ రెడ్డి
- టెక్నికల్ క్యాంపస్ లో ప్లేస్ మెంట్ డ్రైవ్ విజయవంతం
- ఉత్సాహంగా పాల్గొన్న వందలాది మంది విద్యార్థులు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 22 ( నగరనిజం ) : వృత్తి సామర్థ్యం, నైపుణ్యాభివృద్ధితోనే ఉన్నత ఉద్యోగాలు లభిస్తాయని శ్రీచైతన్య టెక్నికల్ క్యాంపస్ చైర్మన్ కరుణాకర్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడలోని శ్రీ చైతన్య టెక్నికల్ క్యాంపస్ (ఎస్ సీటీసీ) లో శనివారం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించారు. "10000 డీకోడర్స్" సంస్థ ప్రతినిధులు కళాశాలను సందర్శించి, బీ.టెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం నియామక కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఏ కరుణాకర రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఉత్తమ కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరంగా తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం, పోటీ పరీక్షలకు తగిన విధంగా సిద్ధం కావడం ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని సూచించారు. కళాశాల డీన్ డా.ఆర్ యాదగిరి రావు, డైరెక్టర్ డా.ఎంఏ అజీమ్ పెర్వేజ్, శ్రీవెను, శ్రావణిలు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ వృత్తి నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకుంటేనే పోటీ ప్రపంచంలో విజయాలు సాధించగలరని పేర్కొన్నారు. ప్రస్తుతం లభి స్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, సాంకేతిక ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రభాలిక విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ.. రెజ్యూమ్‌ను సమగ్రమైన విధంగా సిద్ధం చేసుకోవడం, నైపుణ్యాలను మెరుగుపర చుకోవడం చాలా అవసరమని, ఇది ప్రారంభం మాత్రమే నని, ముందు ఇంకా ఎన్నో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు ఆమె అభినందనలు తెలి పారు. విభిన్న ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కుర్మిద్ద పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



ఇబ్రహీంపట్నం, నవంబర్ 22 ( నగరనిజం ) : క్రమశిక్షణ, స్వీయ నియంత్రణ ఉన్నప్పుడే నేటి విద్యార్థులు రేపటి బాధ్యత గల పౌరులుగా తయారు అవుతారని యాచారం సీఐ నందీశ్వర్ అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు... విద్యార్థులలో ప్రశ్నించే తత్వం ఉన్నప్పుడే చక్కగా రాణిస్తారని వారు అన్నారు. సమాజంలో గౌరవంగా బ్రతకడానికి చదువు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈ స్థాయిలో ఉన్నానని గుర్తు చేశారు. చదివిన విషయానికి అర్థం తెలుసుకొని ఆచరించినప్పుడే దానికి విలువ ఉంటుందని వారు తెలిపారు. చరవాణి, టెలివిజన్ లు విద్యార్థుల విలువైన కాలాన్ని వృధా చేస్తాయని వారు అన్నారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానం ఇచ్చిన వారికి చాక్లెట్ ఇచ్చి అభినందించారు. స్వపరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులుగా, అధికారులుగా చక్కటి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి, ఉపాధ్యాయులు స్వప్న, రాణి, శ్రీనివాస్, వీరమణి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

ఇబ్రహీంపట్నం, నవంబర్ 22 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రాప్ ప్రొడక్షన్ సబ్జెక్టులో (ఒకటి) అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రాధిక శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎమ్మెస్సీ అగ్రికల్చర్ లో 55 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులు కలిగిన వారు ఈ పోస్టుకు అర్హులని, నెట్, సెట్, పీ.హెచ్ డి., కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈనెల 25వ తేదీలోగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలియజేశారు.

## టీఆర్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భీమగొని మహేష్ గౌడ్



ఇబ్రహీంపట్నం, నవంబర్ 22 ( నగరనిజం ) : తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇబ్రహీంపట్నం తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన భీమగొని మహేష్ గౌడ్ ను నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మహేష్ గౌడ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భీమగోని మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని సంస్థాగత దిశగా జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. బీసీలను రాజకీయంగా చైతన్యం పరుస్తూ రాజ్యాధికార దిశగా అడుగులు వేస్తూ, పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించినందుకు పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న, పార్టీ జిల్లా ఇంచార్జీ సుదగాని హరిశంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కోట్ల వాసుదేవ్, తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు సరైన సమయమిది

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి



ఇబ్రహీంపట్నం, నవంబర్ 22 ( నగరనిజం ) : కేవలం అబద్దాలతోనే కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ ఎన్నికల సందర్భంగా తగురీతిలో బుద్ధిచెప్పాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు అద్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగిన మండల పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రైతులు, మహిళలు, యువత కాంగ్రెస్ పార్టీ తమకిచ్చిన హామీలను గుర్తు చేసుకొని సమాధానం చెప్పడానికి ఇదే సరైన సమయమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం ద్వారా దశలవారీగా ప్రతి దళిత కుటుంబానికి పది లక్షల రూపాయల సాయం అందించడానికి కృషి చేసిందని , నాడు అందరికీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించిన కాంగ్రెస్ ఒక్క కుటుంబానికి కూడా సాయం చేయలేదని విమర్శించారు. అంబేద్కర్ అభయహస్తం పేరిట అన్ని దళిత కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక చేయూత అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మరిచిపోయారని దుయ్యబట్టారు. కేసీఆర్ కిట్, అమ్మఒడి తదితర పథకాలను రద్దు చేసారని, గర్భిణిలు, పిల్లల పౌష్టికాహారం పథకానికి తూట్లు పొడిచారని మండిపడ్డారు. ఉద్యోగులు పిఆర్సీ , ఆరు పెండింగ్ డిఎలు , రిటైర్మెంట్ బెనిఫిట్స్ అడిగితే వారిని ప్రజా వ్యతిరేకులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కేసీఆర్ పాలనలో గాడిలోపడిన వ్యవసాయ రంగం, కాంగ్రెస్ పాలనలో మళ్లీ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఎన్నికల కోసం చీరలు పంచడం తిరిగి మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని విమర్శించారు. సర్పంచ్ ఎన్నికలలో కీలెరిగి వాతలు పెడితే కాంగ్రెస్ పార్టీకి తాను చేసిన మోసం ఏమిటో తెలుస్తుందన్నారు. మాజీ ఎంపిపి కృపేష్, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు దేరంగుల నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచులు కాలె గణేష్, బల్వంత్ రెడ్డి, యాదగిరి, బీరప్ప, మాజీ ఎంపిటిసిలు అచ్చన శంకర్, రవీందర్, మైసయ్య, సొసైటీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకున్న సీనియర్ జర్నలిస్ట్ వడ్ల రవీందర్ చారీ

- కాలి నడకన అయ్యప్ప సన్నిధికి చేరుకున్న వడ్ల రవీందర్ చారీ బృందం
- అయ్యప్ప దర్శనం అనంతరం అరుణాచలానికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



రాజేంద్రనగర్,నవంబర్ 22 (నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా కు చెందిన సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే నేత వడ్ల రవీందర్ చారి శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అయ్యప్ప స్వాముల బృందంతో కలిసి శబరిమల క్షేత్రానికి వెళ్లిన జర్నలిస్ట్ రవీందర్ చారీ.... కాలి నడకన శబరిమల కొండకు చేరుకుని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పరిధిలోని అజీజ్ నగర్ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వడ్ల రవీందర్ చారీ స్థానికులైన అయ్యప్ప స్వాముల బృందంతో కలిసి శబరిమల క్షేత్రానికి వెళ్లారు. ఈ మేరకు శుక్రవారం నాడు అయ్యప్ప స్వాములతో కలిసి కాలినడకన శబరిమల కొండకు చేరుకుని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. శబరిమల క్షేత్రంలో అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్న జర్నలిస్ట్ రవీందర్ చారీ.... జర్నలిస్టులతో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నట్లు చెప్పారు. అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం శబరిమల నుండి నుండి నేరుగా తమిళనాడు లోని శ్రీరంగ పట్టణానికి చేరుకున్నారు. ఈ మేరకు శ్రీరంగ స్వామి దర్శనం చేసుకున్న జర్నలిస్ట్ వడ్ల రవీందర్ చారీ స్వాముల బృందం.... అక్కడి నుండి తమిళనాడులోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం అరుణాచలం కు బయలుదేరారు.

## పరివార్ దాబా ఆక్రమణలపై కొరడా ఝులిపించిన జీహెచ్ఎంసీ

- ఆరాంఘర్ - శంషాబాద్ ఎయిర్ పోర్టు దారిలో ఫుట్ పాత్ ఆక్రమణల కూల్చివేత
- భారీ బందోబస్తు మధ్యన ఆక్రమణలను కూల్చివేసిన జీహెచ్ఎంసీ అధికారులు




రాజేంద్రనగర్,నవంబర్ 22 (నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా వద్ద ఫుట్ పాత్ ఆక్రమణలపై కొరడా ఝులిపించారు జీహెచ్ఎంసీ అధికారులు. ఆరాంఘర్ చౌరస్తా వద్ద రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకున్న పరివార్ డాబా పై కొరడా ఝులిపించిన బబల్దియా అధికారులు.... భారీ పోలీసు బందోబస్తు మధ్యన ఆక్రమణలను కూల్చివేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా నుండి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే దారిలో హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పక్కన ఫుట్ పాత్ స్థలాలను ఆక్రమించుకొని కొందరు ఇష్టా రాజ్యాంగా తాత్కాలిక షెడ్లను నిర్మించారు. ఈ మేరకు పరివార్ దాబా యాజమాన్యం ఫుట్ పాత్ స్థలాన్ని ఆక్రమించుకొని తాత్కాలిక షెడ్లను నిర్మించారు. అయితే పెరిగిన ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆక్రమణలపై చర్యలు మొదలుపెట్టారు జీహెచ్ఎంసీ అధికారులు. ఇప్పటికే మైలార్ దేవ్ పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ స్థలాలను ఆక్రమించుకొని చేపట్టిన ఆక్రమణలను కూల్చి వేసిన జీహెచ్ఎంసీ అధికారులు.....తాజాగా ఆరాంఘర్ - శంషాబాద్ ఎయిర్ పోర్ట్ దారిలో ఫుట్ పాత్ ఆక్రమణలపై కొరడా ఝులిపించారు. ఈ మేరకు శనివారం నాడు భారీ పోలీసు బందోబస్తు మధ్యన ఆరంఘర్ చౌరస్తా లో ఫుట్ పాత్ ఆక్రమణలను కూల్చివేశారు. పరివార్ దాబా ఎదురుగా రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మించిన షెడ్డుతో పాటు ఆక్రమణలను జేసీబీ సాయంతో కూల్చివేశారు.



## పెద్ద గోల్కొండ వద్ద ఔటర్ పై ఘోర రోడ్డు ప్రమాదం





- లారీ ఢీకొని యువకుడు మృతి, మరో మహిళకు తీవ్ర గాయాలు
- మెదక్ నుండి కొల్లాపూర్ వెళ్తుండగా పెద్ద గోల్కొండ వద్ద ప్రమాదం

రాజేంద్రనగర్,నవంబర్ 22 (నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద గోల్కొండ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై శనివారం నాడు ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోగా.... కారులో ప్రయాణిస్తున్న మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లాలోని బ్రాహ్మిన్ స్ట్రీట్ కు చెందిన కాముని భరత్ (26) అనే యువకుడు శనివారం ఉదయం టీజీ 35, ఎ 0224 నంబరు గల కారులో ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా తమ బంధువులతో కలిసి కొల్లాపూర్ కు బయలుదేరారు. అయితే కారు శంషాబాద్ మండలం లోని పెద్ద గోల్కొండ వద్దకు రాగానే వెనకాలే వస్తున్న ఓ లారీ (నంబర్ టీఎస్ 06, యూఏ 8488) అదుపుతప్పి కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు ఒకపక్క ధ్వంసం అయ్యింది. దీంతో కారును నడుపుతున్న భరత్ పక్కకు ఆపి పరిశీలిస్తుండగానే వెనకాలే దూసుకొచ్చిన మరో లారీ రోడ్డుపై నిలుచున్న భరత్ తో పాటు కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భరత్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందగా.... కారులో కూర్చున్న శేఖర్ తో పాటు అతని భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ పోలీసులు.... భరత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను శంషాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. ప్రమాదానికి కారకులైన లారీ డ్రైవర్లను త్వరలోనే అరెస్టు చేస్తామని ఆయన వెల్లడించారు.

## తల్లిదండ్రులు లేని ఆడబిడ్డకు అండగా హైకోర్టు న్యాయవాది సరోజ్ రెడ్డి



**నవంబర్ 22,(నగరనిజం ప్రతినిధి)**మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట్ మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర వెంకట నర్సిములు గారి మేనకోడలి ప్రతానం శనివారం జరిగింది.ఈ శుభ కార్యక్రమంకు ముఖ్య అతిగా హై కోర్ట్ అడ్వాకెట్,బిఆర్ఎస్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి హాజరై నూతన వధువును ఆశీర్వదించారు.తలిదండ్రులు అమ్మాయి కావడంతో 15,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి నూతన వధువుకు అండగా నిలిచారు సరోజ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,సరోజ్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## సాహెబ్‌నగర్ ఆర్యభట్ట హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్

- ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి





**ఎల్బీనగర్, నవంబర్ 22, (నగర నిజం)** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ఆర్యభట్ట ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ విశేషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ "పిల్లలలో సృజనాత్మకత, కొత్త ఆలోచనలు అభివృద్ధి చెందడానికి సైన్స్ ఫెయిర్‌లు గొప్ప వేదిక" అని పేర్కొన్నారు. విద్యార్థులు స్వయంగా రూపొందించిన పలు ప్రాజెక్టులను పరిశీలించిన ఆయన, ప్రతి ప్రాజెక్ట్ యొక్క పనితీరును విద్యార్థులే వివరించడంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మాధురి దేవి, ఉపాధ్యాయులు ఝాన్సీ రాణి, అక్షయ, అక్షిత, ప్రియాంక, హెన్న, అంజలి, మౌనిక, శిల్పా, బాలమణి, అభిషేక్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### ములుగు ఎస్ఐ రఘుపతికి శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ములుగు మండలం, నవంబర్, 22,(నగరనిజం):** మండల కేంద్రంలోని ములుగు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రఘుపతిని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు న్యాయపరమైన రక్షణ కల్పించాలని రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజల మధ్య ఎటువంటి గొడవలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొడతల ప్రభాకర్ గుప్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ సలీం, కొత్తూరు గణేష్, కడపల నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతాడి శ్రీనివాస్, మల్లారెడ్డి, ఐలయ్య, పాల్గొన్నారు.

# నాలుగు మండలాలలో పండిత పరిషత్ కార్యవర్గాల ఎన్నిక

- ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు నివ్వాలి
- 1/2005 యాక్ట్ ను రద్దు చేయాలి
- భాషా పండితులుగా చేసిన కాలానికి నోషనల్ బెనిఫిట్ ఇవ్వాలి
- ఆర్ యు పి పి టి ఎస్ నాయకుల డిమాండ్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 నగరనిజం :వికారాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్. మానుపురి వెంకటేశ్వర్లునేతృత్వంలో ప్రధాన కార్యదర్శి ఎజాజ్ అహ్మద్ సమన్వయంతో శనివారం నాడు మోమిన్ పెట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ మండల కార్యవర్గాలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు మరియు ఎజాజ్ అహ్మద్ మాట్లాడుతూ టెట్ పరీక్ష నుండి భాషా పండితులకు మినహాయింపు కోసం రాష్ట్ర శాఖ కృషి చేస్తుందని మనం దరం అందుకోసం ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైంది అని పిలుపునిచ్చారు. 1/2005 ఆక్ట్ రద్దు కోసం న్యాయ పోరాటం చేయవలసి ఉన్నదని తెలియజేశారు. ఇతర సబ్జెక్టులతో సమానంగా ఉన్నత పాఠశాలలో భాషా ఉపాధ్యాయులను నియమించడం మరియు ప్రాథమిక పాఠశాలలో భాషా పండితులను నియమించడం లాంటి పనులు చేయవలసి ఉన్నదని దానికి పండిత పరిషత్తు మాత్రమే పోరాటం చేస్తున్నదని తెలియజేశారు. ఈ సందర్భంగా కోటపల్లి మండల అధ్యక్షులుగా టీ.వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా మల్లికార్జున్, మహిళా ప్రతినిధిగా ఫాతిమా బేగం మరియు కోశాధికారిగా ఏ.నవీన్ రాజ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.బంట్వారం మండల అధ్యక్షులుగా రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ గఫ్ఫార్, కోశాధికారిగా వెంకటయ్య మరియు మహిళా అధ్యక్షురాలిగా అనిత గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మోమిన్ పేట్ అధ్యక్షులుగా ప్రభావతి, ప్రధాన కార్యదర్శిగా అంగడి నాగరాజు, మహిళా అధ్యక్షులుగా డి.శారద మరియు కోశాధికారిగా కే.రమ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మర్పల్లి మండల అధ్యక్షులుగా ఏ. రాములు, ప్రధాన కార్యదర్శిగా కే. గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా తుల్జారాం సింగ్, కోశాధికారిగా పి. రాఘవేందర్, ప్రచార కార్యదర్శిగా కిషోర్ కుమార్, సహ ప్రధాన కార్యదర్శి అనంత్ రాములు మరియు మహిళా ప్రతినిధిగా యాస్కి ఉమారాణిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మోమిన్ పేట్ కాంప్లెక్స్ ఉర్దూ ప్రతినిధిగా రాబియా బేగంని ఎన్నుకోవడం జరిగింది.ఎంపికైన వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా సహాధ్యక్షులు ఎర్రవల్లి రవి, ఉపాధ్యక్షులు సి.భీమయ్య, భగవాన్ కృష్ణ, రెడ్యా రాథోడ్, శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శులు యం.వెంకటేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాషా ఉపాధ్యాయులు టి.రాఘవేంద్ర, బూరెం రాజు, ఎం.సత్యనారాయణ, ఎం.విజయకుమార్, జబీన్ సుల్తానా, ఏ.ప్రభాకర్, ఎన్.కిష్టప్ప పాల్గొన్నారు.

# పవనగిరి ఫేస్-3లో రూ. 33 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి





**ఎల్బీనగర్, నవంబర్ 22, (నగర నిజం):** పవనగిరి ఫేస్-3 ప్రాంతంలో రూ. 33 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ మహిళా బృందం, సమీప పది కాలనీల సంక్షేమ సంఘ ప్రతినిధులతో కలిసి టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ, "హయత్‌నగర్ బొమ్మలగుడి పరిసరాల్లోని దాదాపు 40 కాలనీల్లో 70% కనీస మౌలిక సదుపాయాల పనులను పూర్తిచేశాం. పవనగిరి ఫేస్-3, ఆదిత్యనగర్ కాలనీలో అయితే 100% మౌలిక వసతులు సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్, స్ట్రీట్ లైట్లు పూర్తయ్యాయి" అని తెలిపారు. కాలనీ అభివృద్ధిలో భాగస్వామ్యంగా నిలిచిన సంక్షేమ సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, "నేను కార్పొరేటర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కాలనీలో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తున్నాను. ప్రతి సంఘ సభ్యుడికి, ప్రతి నివాసికి మా కుటుంబ సభ్యుడిలా ముందుంటున్నాను. అభివృద్ధి నా ధ్యేయం" అని పేర్కొన్నారు. 2-3 కోట్లతో కొత్త సీసీ రోడ్డు త్వరలో విజయవాడ జాతీయ రహదారి నుంచి బొమ్మలగుడి నాగోల్ వెళ్లే ప్రధాన రహదారి గత వర్షాలతో దెబ్బతినడం, అలాగే అది 15-20 ఏళ్ల క్రితం వేసిన రోడ్డు కావడంతో, త్వరలోనే 2-3 కోట్ల వ్యయంతో 23 అడుగుల వెడల్పుతో కొత్త సీసీ రోడ్డు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయిస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఇంకా మిగిలిన 30%-%40% పనులు రెండునెలల్లో పూర్తి డివిజన్‌లో మిగిలి ఉన్న కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న 30%-%40% పనులను కూడా రెండు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు హరి ప్రసాద్, మాధవ్ రెడ్డి, సాయిలు గౌడ్, సిఐ సైదిరెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, హరినాథ్, లక్ష్మారెడ్డి కాలనీవాసులు నరసింహుడు, వెంకటేశ్వరరావు, సంపత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, డి. వెంకటేష్, సికిందర్ రెడ్డి, జలేందర్, వెంగల్ రెడ్డి, హరినాధ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి మరియు కాలనీ మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు...

**రాజేంద్రనగర్,నవంబర్ 22 (నగరనిజం ప్రతినిధి):**మిగిలిన 34 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని ఆయన వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు వచ్చారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులు తమ ఆయుధాలను కూడా అప్పగించారని ఆయన అన్నారు. 37 మందికి తక్షణ సహాయంగా రూ.25 వేల చొప్పున అందజేశామని, ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉందని తెలిపారు.

# కొత్వాల్ గూడ - ఎయిర్పోర్ట్ కాలనీ రోడ్డుకు మోక్షం


- 1.95 కోట్లతో తలపెట్టిన బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపిన కొత్వాల్ గూడ నేతలు



**రాజేంద్రనగర్,నవంబర్ 22 (నగరనిజం ప్రతినిధి):**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీ - కొత్వాల్ గూడ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ మేరకు 1.95 కోట్ల నిధులతో తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణం పనులకు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. మరోవైపు కొత్వాల్ గూడ - ఎయిర్ పోర్ట్ కాలనీ మధ్యన బీటీ రోడ్డు నిర్మాణం పనులను చేపట్టడం పట్ల స్థానిక కాంగ్రెస్ నేతలతో పాటు కాలనీవాసులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావుకు కృతజ్ఞతలు చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్ పోర్ట్ కాలనీ నుండి కొత్వాల్ గూడ గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా గతుకులమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వీధి దీపాలు లేకపోవడంతో గతుకుల రోడ్డుపై రాకపోకలు సాగిస్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కొత్వాల్ గూడ - ఎయిర్ పోర్ట్ కాలనీ మధ్యన తక్షణమే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేత శేఖర్ గుప్తా, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గంధం రవీందర్ ముదిరాజ్, శంషాబాద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్ తదితర నేతలు అధికారులతో పాటు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు కు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయితే ఎట్టకేలకు స్పందించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు కొత్వాల్ గూడ - ఎయిర్పోర్ట్ కాలనీ మధ్యన బీటీ రోడ్డు నిర్మాణానికి పచ్చ జెండా ఊపారు. ఈ మేరకు ఐజిఆర్ఎస్ నిధులలో నుండి 1.95 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడానికి నిర్ణయించారు. ఈ నేపథ్యంలో బీటీ రోడ్డు నిర్మాణం పనులకు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం నాడు శంకుస్థాపన చేశారు. బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే కొత్వాల్ గూడ గ్రామస్తుల ప్రయాణ కష్టాలు తీరుతాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రకటించారు. మరోవైపు కొత్వాల్ గూడ గ్రామానికి రోడ్డు నిర్మాణం కోసం కృషి చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు కు స్థానిక మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్, మాజీ కౌన్సిలర్ పగడాల లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత శేఖర్ గుప్తా, కొత్వాల్ గూడ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గంధం రవీందర్ ముదిరాజ్, శంషాబాద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్ తదితర నేతలు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, సీనియర్ నేత ఆర్ గణేష్ గుప్తా,శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ పగడాల లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు శేఖర్ యాదవ్, గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గంధం రవీందర్ ముదిరాజ్, శంషాబాద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్, మాజీ సర్పంచ్ గుంటి సుందర్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నేతలు గుర్రంపల్లి శ్రీకాంత్ యాదవ్, పత్తి నర్సింగరావు,పగడాల రాజు గౌడ్, చీర్ల మహేష్, అరడ శ్రీనివాస్, కోడిచెర్ల శ్రీనివాస్, నీరటి నరసింహ, అల్వాల్ అంజయ్య, సాత్విక్ గుప్తా, రాగులపల్లి శివకుమార్, రాగులపల్లి మహిపాల్, రాగులపల్లి నాగరాజు, ఎండి ముజీబ్, షాబుద్దీన్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# పహారా వ్యవస్థను బలోపేతం చేసేలా చర్యలు

- పోలీస్ స్టేషన్ లకు ప్రజలు ధైర్యంగా వెళ్లి ఫిర్యాదులు చేయాలి
- మహేశ్వరం డిసిపి గా బాధ్యతలు చేపట్టిన కె, నారాయణ రెడ్డి



**మహేశ్వరం,నవంబర్ 22, (నగరనిజం) :** పహారా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు నేరాలపై కఠిన చర్యలు చేసుకునేలా చిత్తశుద్ధితో పనిచేస్తానని మహేశ్వరం డివిజన్ నూతన డిసిపి కె నారాయణరెడ్డి పేర్కొన్నారు.రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్‌కు నూతన డీసీపీగా కే. నారాయణరెడ్డి (ఐపీఎస్-2013) బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన శాంతి భద్రతలను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ, మహేశ్వరం డివిజన్లోని ప్రజలు ధైర్యంగా పోలీస్ స్టేషన్లకు వెళ్లి ఫిర్యాదులు అందజేయాలన్నారు. మహేశ్వరం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కావడంతో నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్‌ను ప్రజలకు మరింత చేరువ చేస్తూ స్పందనాత్మక పోలీసింగ్‌ను అందించేందుకు కృషి చేస్తానన్నారు. పహారా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, రాత్రి వేళల్లో నేరాలపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రత్యేక రౌండప్ టీములు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. యువతలో పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, ప్రతి ఫిర్యాదును పరిష్కరించేలా ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సామాజిక సమత, శాంతి భద్రతలు నిలుపుకోవడంలో పోలీసులు ప్రజలు కలిసి పని చేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. కొత్త డీసీపీగా నారాయణరెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. మహేశ్వరం జోన్‌లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం నూతన డిసిపి నేతృత్వంలో మరింత బలోపేతం అవుతాయని అభిప్రాయపడ్డారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE